క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి



రేవోజీపేటలో పరిశీలిస్తున్న రమేశ్

దస్తురాబాద్: పోలింగ్ కేంద్రాల వద్ద ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని డీఎల్‌పీవో రమేశ్ అన్నారు. మండలంలోని రేవోజీపేట, బుట్టాపూర్ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను శుక్రవారం డీఎల్‌పీవో పరిశీలించారు. ప్రతి కేంద్రంలో ఓటర్లకు తప్పనిసరిగా మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. దివ్యాంగులకు ర్యాంపులు ఏర్పాటు చేసి.. వీల్‌చైర్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

గొర్రెలకు టీకాలు వేయించాలి

లోకేశ్వరం: యజమానులు తప్పనిసరిగా గొర్రెలకు టీకాలు వేయించుకోవాలని లోకేశ్వరం పశువైద్యాధికారి జెస్సీ అన్నారు. శుక్రవారం మండలంలోని లోకేశ్వరం, కిష్టాపూర్ గ్రామాల్లో 250 జీవాలకు పీపీఆర్ టీకాలను వేశారు. పశువైద్యాధికారి మాట్లాడుతూ జీవాలకు రోగాలు సోకితే సమాచారం ఇవ్వాలని కాపరులకు సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది ఉన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

భైంసా: పట్టణంలోని పార్డి(బి) బైపాస్ రోడ్డులో శుక్రవారం నిర్వహించిన బహిరంగ సభను విజయవంతం చేసినందుకు నియోజకవర్గ వాసులకు ఎమ్మెల్యే అభ్యర్థి విఠల్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న సీఎం కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి హామీ ఇచ్చారని ఎమ్మెల్యే ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తండాలు, పల్లెలు, మండల కేంద్రాల నుంచి వచ్చిన యువత, వృద్ధులకు, మహిళలకు, ప్రజాప్రతినిధులతోపాటు బీఆర్‌ఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

భీమన్న దేవుడి జాతర

ఖానాపూర్: పట్టణంలోని పద్మావతినగర్ కాలనీలోని భీమన్న దేవుని జాతర మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమీప గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘంతోపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు



బలగాల కవాతులో సీఐ నవీన్‌కుమార్

సోన్: శాంతిభద్రతల పరిరక్షణకే కవాతు నిర్వహిస్తున్నట్లు సోన్ సీఐ నవీన్‌కుమార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మండలంలోని గంజాల్‌లో శుక్రవారం సీఐ ఆధ్వర్యంలో బలగాలతో కలిసి స్థానిక పోలీసులు కవాతు నిర్వహిచారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సైలు సంతోషం రవీందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

లక్ష్మణచాంద: అసంక్రమిక వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సహాయకుడు శివకృష్ణగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని పార్‌పెల్లి పంచాయతీలోని పొట్టపల్లి గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మధుమేహం, బీపీ, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ తదితర వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పలువురికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

పసుపు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

సోన్: పసుపు పంటకు తాటాకుమచ్చ తెగులు, ఆకుమచ్చ తెగులు సోకుతుందని రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో ఆనంద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పసుపు పంటను ఏవో పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. గాలిలో ఎక్కువ తేమ, తక్కువ ఉష్ణోగ్రతలు ఉండటంతో తెగులు వ్యాపించే అవకాశం ఎక్కువ ఉందన్నారు. దీని నివారణకు లీటరు నీటికి గ్రాము కార్బండజిమ్ లేదా గ్రాము థయో పానెట్ మందును మిల్లీలీటరు ప్రోఫికోనజల్‌తో కలిపి 15 రోజుల్లో రెండుసార్లు పిచికారీ చేయాలని రైతులకు సూచించారు. వారి వెంట ఏఈఓ అంబాజీ, రైతులు పాల్గొన్నారు.

తీరనున్న ఇబ్బందులు

- పంచాయతీల్లో వేగంగా సాగుతున్న సొంత భవనాల నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, సిబ్బంది



కొరటికల్‌లో పూర్తయిన భవనం



ఆరెపల్లిలో కొనసాగుతున్న భవన నిర్మాణం

మామడ: మండలంలోని ఆయా గ్రామపంచాయతీలకు సొంత భవనాలు మంజూరవగా నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాల్లేకపోవడంతో ప్రస్తుతం కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల్లో తాత్కాలికంగా కొనసాగిస్తున్నారు. పనులు పూర్తయి నూతన భవనాలు వినియోగంలోకి వస్తే గ్రామస్తులతోపాటు సిబ్బంది కష్టాలు దూరం కానున్నాయి.

మండలంలో..

మామడ మండలంలో 27 గ్రామపంచాయతీలు కాగా.. ఇందులో 14 పంచాయతీలు నూతనంగా ఏర్పాటయ్యాయి. ఇందులో పాతవైన 13 పంచాయతీల్లో ఐదు గ్రామాలకు మాత్రమే సొంత భవనాలున్నాయి. మిగతావి 22 గ్రామపంచాయతీలు. అధికారుల ప్రతిపాదనల మేరకు న్యూలింగంపల్లి గ్రామానికి మినహా 21 పంచాయతీల్లో సొంత భవనాలకు నిధులు మంజూరయ్యాయి. ఒక్కో భవనానికి ఉపాధిహామీ పథకం కింద రూ.20 లక్షలు విడుదల చేయగా.. మే మాసంలో పనులు ప్రారంభించారు.

ఇబ్బందులు దూరమవుతాయి



పంచాయితీకి సొంత భవనం లేక కమ్యూనిటీ హాల్‌లో కార్యాలయం ఏర్పాటు చేశాం. ఈ ఏడాది మే మాసంలో నిధులు మంజూరయ్యాయి. పంచాయతీలో సొంత భవనం నిర్మాణ పనులు సాగుతున్నాయి. పనులు పూర్తయితే ప్రజలకు సిబ్బందికి ఇబ్బందులు దూరం అవుతాయి. – అరవింద్‌రావ్, సర్పంచ్, ఆరెపల్లి

పనులు పర్యవేక్షిస్తున్నాం



గ్రామపంచాయతీల్లో కొనసాగుతున్న భవన నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు సిబ్బందితో కలిసి పర్యవేక్షిస్తున్నాం. ఒక్కో గ్రామానికి రూ.20లక్షలు మంజూరు చేశాం. నిర్మాణాలు పూర్తయితే సొంత భవనాల్లోనే సమావేశాలు నిర్వహించుకోవచ్చు. – రమేశ్, ఎంపీడీవో, మామడ

తీరనున్న కష్టాలు..

ప్రస్తుతం కొన్ని పంచాయతీల్లో భవనాలు శిథిలం కావడం, మరికొన్ని చోట్ల భవనాలు లేక పంచాయతీల రికార్డులను, సమావేశాలను నిర్వహించడం ఇబ్బందిగా మారింది. పరిమండల్, కిషన్‌రావ్‌పేట్, దిమ్మదుర్తి, పొన్కల్, పోతారం గ్రామాల్లో ఇప్పటికే పంచాయతీ కార్యాలయాలకు భవనాలు ఉండగా.. మిగతా వాటికి లేవ్. కొరిటికల్‌లో పంచాయతీ భవన నిర్మాణం పూర్తవడంతో అందుబాటులోకి వచ్చింది. అధికారులు ప్రతిపాదనలు, ప్రజల వినతి మేరకు ప్రభుత్వం ఉపాధిహామీ పథకం కింద మామడ, కప్పన్‌పల్లి, ఆదర్శనగర్, రాయదారి, ఆరేపల్లి, జయరాంతండా, బండలఖానాపూర్, వాస్తాపూర్, అనంతపేట్, గాయిద్‌పల్లి, న్యూసాంగ్వి, కమల్‌కోట్, నల్దుర్తి, లింగాపూర్, రాయదారి, జగదాంబతండా, బూరుగుపల్లి, తాండ్ర, మొండిగుట్ట, రాశిమెట్ల గ్రామాలకు భవనాలు మంజూరు చేయడంతో పనులు కొనసాగుతున్నాయి.

మహాజనసభకు తరలిరావాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సభ్యులు

నిర్మల్‌టౌన్: హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో ఈనెల 5న నిర్వహించే తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మహాజనసభ కు జిల్లా నుంచి పెద్దఎత్తున తరలిరావాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకోజి కిషన్ కో రారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మం గారి ఆలయంలో మహాజన సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌చారి, ప్రభాకర్ రమణ, ముప్పిడి రవి, రాజేశ్వర్, నాగచారి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నేతల మాటలు నమ్మొద్దు

- ముధోల్ బీజేపీ అభ్యర్థి రామారావ్‌పటేల్



రాయపూర్‌కాండ్లీలో ఓ హోటల్‌లో బజ్జీలు వేస్తున్న రామారావుపటేల్

లోకేశ్వరం: బీఆర్‌ఎస్ నాయకుల మాటలు నమ్మొద్దని ముధోల్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి పవార్ రామారావ్ పటేల్ అన్నారు. శుక్రవారం మండలంలోని కిష్టాపూర్, నర్సింహనగర్‌తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాల్లోని భూములకు ఎత్తిపోతల పథకం ద్వారం సాగునీరు అందిస్తామన్నారు. తండాల్లో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తామని బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అంతకుముందు లంబాడా మహిళలతో రామారావు పటేల్ నృత్యం చేశారు. నగర్, రాయపూర్‌కాండ్లీ, హథ్‌గాం, చింతకుండ తండాల్లో బీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. రాయపూర్‌కాండ్లీలో ఓ హోటల్‌లో బజ్జీలు వేస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్‌బాబు, చిన్నారావు, జయసాగర్, జీవన్, రమేశ్, శ్రీధర్, లక్ష్మణ్‌రావు, సుమన్‌కుమార్, రమేశ్, భాస్కర్, రమణారావు తదితరులు ఉన్నారు.

భైంసాలో నిరసన ఫ్లెక్సీలు..!

భైంసాటౌన్: పట్టణంలో సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ నేపథ్యంలో కొందరు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన వ్యక్తం చేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో భైంసాలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు కాలేదంటూ పట్టణంలోని భైంసా–నిర్మల్ రహదారి పక్కన ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. భైంసా, బాసర, ముధోల్ అభివృద్ధికి రూ.వంద కోట్ల చొప్పున కేటాయిస్తామని ఇచ్చిన హామీ విస్మరించి గడ్డెన్నవాగు ప్రాజెక్టు కాల్వల నిర్మాణం, ట్రిపుల్ ఐటీలో సమస్యల పరిష్కారం, గుండెగాం ముంపు సమస్య, పంచగుడి–అర్లి వంతెన, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పంపిణీ వంటి హామీలు అమలు చేయలేదని పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు.





సామాజిక మాధ్యమంలో వైరలైన ఫ్లెక్సీ, ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

ఇదిలా ఉండగా లోకేశ్వరం మండలం రాజేశ్‌బాబు తండాలో తెలంగాణ క్రీడా ప్రాంగణం కోసం తన భూమి లాక్కున్నారని తండాకు చెందిన జాదవ్ మోతీరాం పేరిట ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. సాగు భూమిని లాక్కోవడం మీకు న్యాయమా అని ప్రశ్నించారు.

సీఎం సభలో మహిళల నిరసన



మహిళలతో మాట్లాడుతున్న ఎస్పీ ప్రవీణ్‌కుమార్

భైంసాటౌన్: పట్టణంలో శుక్రవారం జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభలో కొద్దిసేపు గందరగోళం నెలకొంది. ఓ వైపు సీఎం ప్రసంగిస్తుండగానే కొందరు మహిళలు తమ సమస్యలు పరిష్కారం కాలేదంటూ నిరసన గళం వినిపించారు. ముంపు గ్రామమైన గుండెగాం వాసులకు ప్యాకేజీ మంజూరైనట్లు చెబుతున్నా.. పునరావాసం కల్పించడం లేదని పలువురు మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముధోల్ మండలం బోరిగాంలో అనర్హులకు దళితబంధు ఇచ్చారని మహిళలు ఆరోపించారు. పరిస్థితిని గమనించిన ఎస్పీ ప్రవీణ్‌కుమార్ వారి వద్దకు చేరుకుని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అనంతరం సీఎం ప్రసంగం ముగియడంతో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసేది లేదని మహిళలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలో చేరిన మహిళలతో నాయకులు

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో మహిళలు శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెడ్మ బొజ్జు పటేల్ నాయకత్వంలో పని చేసేందుకు పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో దయానంద్, చిన్నం సత్యం, షబ్బీర్‌పాషా, నిమ్మల రమేశ్, తోట సత్యం, గంగనర్సయ్య, అమానుల్లాఖాన్, శ్యామ్, సలీంఖాన్, షౌకత్‌పాషా, రవి, జంగిలి శంకర్, శ్రీనివాస్, సచిన్, తదితరులున్నారు.

శ్రీహరిరావును గెలిపించాలని ప్రచారం

సోన్: తొమ్మిదేళ్ల పాలనలో నిరుద్యోగులు, మహిళలను మోసం చేసిన సీఎం కేసీఆర్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని నిర్మల్ కాంగ్రెస్ అభ్యర్థి కూచాడి శ్రీహరిరావు కూతురు న్యాయవాది మాధురి అన్నారు. శుక్రవారం మండలంలోని పాక్‌పట్ల గ్రామంలో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. శ్రీహరిరావును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంతర్గత ఆడిట్

కుంటాల: మండలకేంద్రంలోని సమైక్య కార్యాలయంలో శుక్రవారం అంతర్గత ఆడిట్‌ను సీబీవో పోశెట్టి ఆధ్వర్యంలో నిర్వహించారు. 2023 ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు లావాదేవీలకు సంబంధించిన పుస్తక నిర్వహణపై ఆడిట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సీసీలు పెంటన్న యూసుఫ్, కవిత, అకౌంటెంట్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

దేవతామూర్తుల ఊరేగింపు

కుంటాల: మండలంలోని అంబకంటితండాలో శ్రీ జగదాంబదేవి, రామారావు మహరాజ్ ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా శుక్రవారం దేవతామూర్తులను ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. వేద పండితుల ఆధ్వర్యంలో పుణ్యావచనం, యాగశాల సంస్కారము, రక్షాబంధనము, నవగ్రహ, వాస్తు, యోగిని సర్వతోభద్ర మండల పూజ, అగ్నిస్థాపన, యథావిధి హోమం, జలాధివాసము, హారతి, అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ జాదవ్ శంకర్, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు రాథోడ్ విమల, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

కూలిన వంతెన.. తప్పిన ముప్పు



జాఫ్రపూర్ సమీపంలో

సోన్: మండలంలోని జాఫ్రపూర్ గ్రామ సమీపంలో సరస్వతీ కాలువపై నిర్మించిన వంతెన శుక్రవారం కూలిపోయింది. సుమారు 45 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన కూలే సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. వెంటనే శిథిలాలు తొలగించి కొత్త వంతెన నిర్మిస్తామని అధికారులు తెలిపారు.

ఆదరించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్



నచ్చన్‌ఎల్లాపూర్‌లో ర్యాలీ తీస్తున్న జాన్సన్‌నాయక్

కడెం: వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించి ఆదరిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని నర్సాపూర్, నచ్చన్‌ఎల్లాపూర్, మాసాయిపేట్, ఎలగడప, దిల్దార్‌నగర్, లక్ష్మీసాగర్, చిట్యాల్ గ్రామాల్లో ర్యాలీ చేసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే ఖానాపూర్ నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీక్ అహ్మద్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ జీవన్‌రెడ్డి, సర్పంచ్‌లు బొడ్డు గంగన్న, బాదురావు, రాముగౌడ్, సత్తెమ్మ, విజయస్టీఫెన్, రాజు, నాయకులు తదితరులు ఉన్నారు.

ఆశీర్వాద సభకు తరలిన నాయకులు



కుభీర్ నుంచి వెళ్తున్న కార్యకర్తలు



కన్కపూర్ నుంచి వెళ్తున్న బీఆర్‌ఎస్ కార్యకర్తలు

లోకేశ్వరం: మండలంలోని ధర్మోర, పంచగుడి, రాయపూర్‌కాండ్లీ, వట్టోలి, లోకేశ్వరం, రాజూర, మన్మద్, పోట్‌పల్లి, నగర్, గడ్‌చాంద, కన్కపూర్ తదితర గ్రామాల నుంచి బీఆర్‌ఎస్ కార్యకర్తలు శుక్రవారం భైంసాలో సీఎం కేసీఆర్ పాల్గొన్న ప్రజా ఆశీర్వాద సభకు తరలివెళ్లారు. ప్రత్యేక వాహనాల్లో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వెళ్లారు.

కుభీర్: భైంసాలో జరిగిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని వివిధ గ్రామాల బీఆర్‌ఎస్ కార్యకర్తలు తరలివెళ్లారు. మండల కేంద్రం తోపాటు రంజి, సిర్పెల్లి, దొడర్నా, బెల్గాం తండా తోపాటు నిగ్వా, పల్సి, పార్డి(బి) గ్రామాల ప్రజలు ఆటోలు, ఇతర వాహనాల్లో వెళ్లారు.

కుంటాల: భైంసాలో నిర్వహించిన సీఎం ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని ఆయా గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కేసీఆర్ కారు ముందు ఉన్న చిత్రపటాన్ని బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ దత్తాద్రి, శంకర్‌గౌడ్, బుచ్చన్న, అశోక్ రెడ్డి, రమణగౌడ్, పోతారెడ్డి సభలో సీఎంకు అందించారు.

తానూరు: భైంసాలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, చంద్రకాంత్‌యాదవ్, మండల ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ తదితరులు వెళ్లారు.

పథకాలు చూసి బీఆర్‌ఎస్‌కు ఓటేయండి



నర్సాపూర్(జి)లో ప్రచారం చేస్తున్న నర్సాగౌడ్

నర్సాపూర్(జి): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్‌కు ఓటేయాలని ఆ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన గౌడ కులస్తులను, గ్రామస్తులను కలిసి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు లక్ష్మణ్‌గౌడ్, భూమాగౌడ్, రాజు గౌడ్, రమేశ్‌గౌడ్, ముత్తాగౌడ్, పిరాజీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

సోన్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని శుక్రవారం ఆ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి వి.సత్యనారాయణగౌడ్ జెడ్పీటీసీ సభ్యులు జీవన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వినోద్‌కుమార్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షులు గంగాధర్, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మోహినొద్దీన్, అంబేకర్ ప్రసాద్, కాంతయ్య, శ్రీనివాస్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే గ్రామాల ప్రగతి



గోసంపల్లెలో మాట్లాడుతున్న రాథోడ్ రమేశ్



నిర్మల్‌లో బీజేపీలో చేరిన వారితో మహేశ్వర్‌రెడ్డి

ఖానాపూర్: బీజేపీ అధికారంలోకి వస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రాథోడ్ రమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోసంపల్లె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు బీజేపీలో చేరగా.. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండలాధ్యక్షుడు టేకు ప్రకాశ్, గుడాల రాజన్న, పెద్దిరమేశ్, గడ్డం రవీందర్, దాసరి రాజేశ్వర్, రాజ్‌కుమార్, విలాస్, తదితరులున్నారు.

బీజేపీలో చేరిక

నిర్మల్‌చైన్‌గేట్: సారంగపూర్ మండలం గోపాల్‌పేట్, స్వర్ణ గ్రామంతోపాటు నిర్మల్‌రూరల్ మండలం రత్నాపూర్‌కాండ్లి, వెంగ్వాపేట్ గ్రామాలకు చెందిన పలువురు శుక్రవారం బీజేపీలో చేరారు. జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మహేశ్వర్‌రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నల్ల ఇంద్రకరణ్‌రెడ్డి, కరిపెవిలాస్, చంద్రప్రకాశ్‌గౌడ్, రాంశంకర్‌రెడ్డి, రాజేశ్వర్, రాజేందర్, శ్రావణ్, వీరయ్య, రామారావు, మధు, వెంకటేశ్, తిరుమలచారి పాల్గొన్నారు.

సోన్: సోన్ మండలం న్యూవెల్మల్ గ్రామ సర్పంచ్ అంకం గంగామణి, వార్డు సభ్యులు ప్రభాకర్, గంగయ్య, హరీశ్, సాగర్, వినోద్ దశరథ్‌తోపాటు 100 మంది బీఆర్‌ఎస్ కార్యకర్తలు బీజేపీలో చేరారు. వారికి మహేశ్వర్‌రెడ్డి నిర్మల్‌లోని తన నివాసంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నాగయ్య, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రాచకొండ సాగర్, సరికెల గంగన్న, హరీశ్‌రెడ్డి, మార గంగారెడ్డి, భూమారెడ్డి, జ్ఞానేశ్వర్, గంగాధర్, సురేందర్, సాయన్న, విజయ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎస్‌ఈఏఎస్ పరీక్ష



వద్యాల్‌లో పరిశీలిస్తున్న నోడల్ అధికారి సాయికృష్ణ

లక్ష్మణచాంద: మండలంలోని వద్యాల్, లక్ష్మణచాంద క్లస్టర్ల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో 3, 6, 9 తరగతుల విద్యార్థులకు ఎస్‌ఈఏఎస్(స్టేట్ ఎడ్యుకేషనల్ అచీవ్‌మెంట్ సర్వే) పరీక్ష నిర్వహించారు. పరీక్షల నిర్వహణను మండల నోడల్ అధికారి సాయికృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అశోక్‌వర్మ, రాజు నాయక్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీఆర్పీలు సుధాకర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రం పరిశీలించిన ఎంఈవో

తానూరు: మండలంలోని ఆయా పాఠశాలల్లో శుక్రవారం రాష్ట్ర విద్యాసాధన సర్వే పరీక్ష నిర్వహించారు. హిప్నెల్లిలోని ఆర్యభట్ట పాఠశాలలో నిర్వహించిన పరీక్ష కేంద్రాన్ని ఎంఈవో సుభాష్ పరిశీలించారు. మండలంలో 28 పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.